7, 8వ తేదీల్లో
భారీ వర్షాలు!

హైదరాబాద్,జూలై 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుకుగా మారాయని, దీంతో 7, 8వ తేదీల్లో భారీ వర్షాలు పడే అవకాశమున్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి, నాగర్‌కర్నూల్, ములుగు, మహబూబాబాద్, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, జనగామ, హనుమకొండ జిల్లాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయని అంచనా వేసింది. మిగిలిన జిల్లాల్లోనూ మోస్తారు వానలు పడుతాయని తెలిపింది. మరోవైపు గురువారం రాష్ట్రంలోని ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురిశాయి.

బాలిక గర్భ విచ్ఛిత్తికి అనుమతి
లైంగికదాడి బాధితురాలి తల్లి పిటిషన్‌పై హైకోర్టు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): పదిమంది కామాంధులు ఆరు నెలలకుపైగా లైంగికదాడికి పాల్పడటంతో అవాంఛనీయ గర్భం దాల్చిన బాలిక దయనీయ స్థితి హైకోర్టుకు చేరింది. ఆమెకు గర్భ విచ్ఛిత్తికి గాంధీ దవాఖాన వైద్యులు నిరాకరించడంతో బాలిక తల్లి హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన హై కోర్టు బాలిక గర్భం తొలగింపునకు శుక్రవారం ఉత్తర్వులు జారీచేసింది. మెడికల్ బోర్డు ఇచ్చిన రిపోర్టు ఆధారంగా బాలిక, ఆమె తల్లి అనుమతి తీసుకుని అబార్షన్ చేయాలని గాంధీ సూపరింటెండెంట్‌కు న్యాయమూర్తి జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి ఆదేశాలు జారీచేశారు. అబార్షన్ చేయకపోతే బాలిక శారీరక, మానసిక వేదనకు గురవుతుందని బాధితుల తరపు న్యాయవాది వసుధా నాగరాజ్ కోర్టుకు విన్నవించారు. 20 నెలల గర్భస్థ పిండం తొలగింపునకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కోర్టు ఆదేశాల మేరకు స్పెషలిస్ట్ డాక్టర్లతో ఓ మెడికల్ బోర్డు ఏర్పాటు చేసిన గాంధీ యాజమాన్యం సీల్డ్ కవర్‌లో నివేదిక అందజేసింది. పరిశీలించిన న్యాయమూర్తి, ఇటువంటి ఘటనలు జరగడం బాధాకరమని, బాలిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గర్భ విచ్ఛిత్తికి అనుమతిస్తున్నట్టు పేర్కొన్నారు.

9న తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ) : తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. 16న ఆణివార ఆస్థానం సందర్భంగా వారం రోజుల ముందుగా ఆలయంలో తిరుమంజనం జరుపడం ఆనవాయితీగా వస్తుందని టీటీడీ అర్చకులు తెలిపారు. అదేవిధంగా వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతున్నట్లు అధికారులు చెప్పారు. శుక్రవారం స్వామివారిని 63,826 మంది భక్తులు దర్శించుకున్నారని, కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 4.23 కోట్లు వచ్చిందని వెల్లడించారు.

భట్టి అవుట్.. ఉత్తమ్ ఇన్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఐవోసీ భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం జరిగిన హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫొటో పక్కన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫొటోకు బదులు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఫొటో పెట్టడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది. భట్టికి బదులు ఉత్తమ్ ఫొటో పెట్టడమేంటని ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు చర్చించుకుంటున్నారు. ఇది అధికారుల తప్పిదమా? అవగాహన లోపమా? అనేది తెలియాల్సి ఉన్నది. – హుస్నాబాద్

10 నుంచి అగ్రి డిప్లొమా కౌన్సెలింగ్

హైదరాబాద్, జూలై 5(నమస్తే తెలంగాణ)/వ్యవసాయ యూనివర్సిటీ: వ్యవసాయ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి ఈనెల 10 నుంచి 12వరకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని పాలిటెక్నిక్‌లు, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లో రెండేండ్ల వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ డిప్లొమా కోర్సుల్లో, మూడేళ్ల డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ రఘురామిరెడ్డి తెలిపారు. ఈ ఏడాది పాలిసెట్ ర్యాంకుల ఆధారంగా, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు www.pjtsau.edu.in సంప్రదించాలని సూచించారు.

నేడు 'దోస్త్'
మూడో విడత సీట్ల కేటాయింపు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) మూడో విడత సీట్లను శనివారం కేటాయిస్తారు. మూడో విడతలో 66,976 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 80,312 మంది విద్యార్థుల వెబ్ ఆప్షన్లు ఎంచుకున్నారు. వీరికి వెబ్ ఆప్షన్లు, మెరిట్ ఆధారంగా శనివారం సీట్లను కేటాయిస్తారు. ఇప్పటికే రెండు విడతల కౌన్సెలింగ్ ముగియగా, ఫస్టియర్‌లో 93,214 మంది విద్యార్థులు ప్రవేశాలు పొంది సెల్ఫ్‌రిపోర్టింగ్ చేసినట్టు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఈ నెల చివరి వారం నుంచి డిగ్రీ ఫస్టియర్ క్లాసులను ప్రారంభిస్తామని వెల్లడించారు.

8 నుంచి సీఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి విదేశీ విద్యానిధి పథకం కింద స్పింగ్ సీజన్ కోసం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 8 నుంచి ప్రారంభం కానున్నది. మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. విదేశాల్లో పీజీ, పీహెచ్‌డీ తదితర ఉన్నత విద్యను అభ్యసించాలనుకొనే మైనార్టీ విద్యార్థులు 8 నుంచి ఆగస్టు 7వ రకు ఈపాస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి నుంచి ఈ నెల31వరకు యూకే, యూఎస్‌ఏ, కెనడా, సింగపూర్, జర్మనీ, సౌత్‌కొరియా, జపాన్, ఫ్రాన్స్, న్యూజిలాండ్ తదితర విదేశీ యూనివర్సిటీల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులే అర్హులని వెల్లడించారు.

కొనసాగుతున్న 'గ్రూప్-4' వెరిఫికేషన్
నిరుద్యోగుల ఆందోళనతో ఇబ్బంది పడిన అభ్యర్థులు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ వద్ద శుక్రవారం ముట్టడి కార్యక్రమం కొనసాగుతుంటే.. మరోపక్క గ్రూప్-4 ఉద్యోగాల కోసం నిర్వహిస్తున్న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం అభ్యర్థులు వచ్చారు. ఈ క్రమంలో నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనతో గ్రూప్-4 అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఆందోళన నడుమ గ్రూప్-4 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ప్రక్రియ నిర్వహించారు.

గురుకులంలో వెబ్ ఆప్షన్స్ ప్రారంభం

తెలంగాణ మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీలో లైబ్రేరియన్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల నుంచి సొసైటీ వెబ్‌ఆప్షన్స్‌ను స్వీకరిస్తున్నది. శనివారం సాయంత్రం 6గంటల్లోగా వెబ్ కౌన్సెలింగ్ ఎంపిక చేసుకోవాలని వెల్లడించింది. 8న పోస్టింగ్ ఆర్డర్స్‌ను జారీ చేయనున్నట్టు సొసైటీ పేర్కొంది. తమకు కేటాయించిన పాఠశాలల్లో 9 నుంచి రిపోర్ట్ చేయాలని అభ్యర్థులకు స్పష్టంచేసింది.

బడ్జెట్‌లో 'పాఠశాల' వాటా 20వేల కోట్లు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర బడ్జెట్‌లో భాగంగా రూ. 20 వేల కోట్లకు పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదనలు రూపొందించింది. త్వరలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నిర్వహించే సమావేశంలో ప్రతిపాదించనుంది. దీంట్లో రూ.16 వేల కోట్లకుపైగా నిధులు టీచర్ల వేతనాలకు సంబంధించినవే ఉండనున్నాయి. మిగతా మొత్తం సమగ్రశిక్ష, మధ్యాహ్న భోజన పథకంలో రాష్ట్ర వాటాగా ఉన్నట్టు తెలిసింది.

డీఎస్సీ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఈవీ నర్సింహారెడ్డి తెలిపారు. 18 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలను తొలిసారిగా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టీచర్ల బదిలీలు, పదోన్నతులపై అప్పీళ్లను స్వీకరిస్తున్నామని చెప్పారు. శుక్రవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌లో ఆయన మీడియాతో ముచ్చటించారు. ఆ తర్వాత అధికారులతో వర్చువల్‌గా సమావేశాన్ని నిర్వహించి పలు కీలక ఆదేశాలిచ్చారు. డీఎస్ఈ ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్‌ను ఉదయం 10:30 లోపు నమోదుచేయాలని, దీనినే మధ్యాహ్నభోజనానికి పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు. బడిబాట ఎన్‌రోల్‌మెంట్‌ను ఐఎస్ఎంఎస్ పోర్టల్లో అప్‌డేట్ చేయాలని, రెండో జత యూనిఫారాలను వెంటనే కుట్టించాలని పేర్కొన్నారు. మధ్యాహ్నభోజన పథకం వివరాలను రోజూ ఆన్‌లైన్‌లో నమోదుచేయాలని ఆదేశించారు.

రజిస్ట్రీ సం. డి.ఎల. 33004/99 REGD. NO. D. L.-33004/99

भारत का राजपत्र
భారత రాజ పత్రము

सी.जी.-डी.एल.-अ.-25062024-254916
CG-DL-E-25062024-254916
असाधारण
అసాధారణ
EXTRAORDINARY
పార్ట్ -2 సెక్షన్-3 సబ్ సెక్షన్ (2)
PART II—Section 3—Sub-section (ii)
प्राधिकार से प्रकाशित
అధికారికంగా ప్రచురించడమైనది

సం. 2273| నई दिल्ली, शुक्रवार, जून 21, 2024/ ज्येष्ठ 31, 1946
No.2273| న్యూ ఢిల్లీ, శుక్రవారం, జూన్ 21, 2024/ జ్యయిష్ఠ 31, 1946

రోడ్డు రవాణా మరియు హైవేస్ మంత్రిత్వ శాఖ
ప్రకటన
న్యూ ఢిల్లీ, 20 జూన్, 2024

S.O.2393(E). జాతీయ రహదారుల చట్టం 1956 (48 ఆఫ్ 1956) లోని సెక్షన్ 3Aలోని సబ్-సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారాల్ని వినియోగించుకుంటూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ. 86 నుండి కి.మీ. 124.3 వరకు (రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, జగిత్యాల, తెలంగాణ-505327) భూమి విస్తరణలో NH63 యొక్క నిర్మాణం (వెడల్పు చేయుట/ పేవ్డ్ షోల్డర్‌తో రెండు లేన్లు/ ఫోర్ లేనింగ్ మొ।।వి) నిర్వహణ, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ కొరకు దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థము కావలసియున్నదని సంతృప్తి చెందిన తరువాత సదరు భూమిని సేకరించాలనే ఉద్దేశాన్ని ఇందుమూలముగా ప్రకటిస్తోంది. పేర్కొన్న భూమిపై ఆసక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజిట్‌లో ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు, సెక్షన్ 3ని లోని సబ్-సెక్షన్(1) చట్టంలో పెర్కొన్న ప్రకారం కింద పేర్కొన్న ప్రయోజనం కోసం అటువంటి భూమిని ఉపయోగించదాన్ని వ్యతిరేకించవచ్చు.

సదరు భూమిపై ఆసక్తిగల ఎవరేని వ్యక్తి సదరు చట్టంలోని సెక్షన్ 3C యొక్కసబ్-సెక్షన్ (1) క్రింద సదరు భూమిని పైన తెలిపిన ప్రయోజనం కొరకు అభ్యంతరం తెలియజేయువారు అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఇరవై ఒక్కరోజులలోగా తెలియజేవచ్చును.

ఆట్టి ప్రతి అభ్యంతరాన్ని సమర్థ ప్రాధికారి అనగా రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్, జగిత్యాల వ్రాతపూర్వకముగా దానికిగల కారణాలు తెలియజేయవలెను మరియు సమర్థ ప్రాధికారి అభ్యంతరము తెలిపే వ్యక్తికి స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా తెలియజేసేందుకు అవకాశం కల్పిసారు మరియు అట్టి అభ్యంతరాలు విచారించిన తరువాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తరువాత అభ్యంతరాలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారిచే ఇవ్వబడే ఏ ఉత్తర్వు అయినా తుదిగా వుంటుంది. ఈ ప్రకటన పరిధిలో కవర్ చేయబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు సమర్థ ప్రాధికారి యొక్క పైన తెలిపిన కార్యాలయంలో లభిస్తాయి మరియు ఆసక్తిగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాలో కి.మీ.86.000 నుండి కి. మీ. 124.3వరకు (రెవెన్యూ డివిజినల్ అధికారి, జగిత్యాల, తెలంగాణ 505327) భూమి విస్తీర్ణముతో ఎన్‌హెచ్-63లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

జిల్లా: జగిత్యాల
https://egazette.gov.in/
Publication date 20.06.2024
https://egazette.gov.in/
https://morth.gov.in/
https://bhoomirashi.gov.in/auth/revamp/showfile.cshtml?TAB=bGFfVGhyZWVBX2ZpbGVz&fk=bm90aWZpY2F0aW9uX2Ik&fkid=Njg2NjE=&EncHid=888128313

Scan for Notification in ENGLISH and HINDI
Scan for Notification in TELAGU

[F. No. NHAI/PIU/MNCL/AJM/2022/3a-01/3A3]
అభయ్ జైన్, డిప్యూటీ సెక్రటరీ
రెవెన్యూ డివిజినల్ అధికారి
మరియు సమర్థ ప్రాధికారి, భూసేకరణ NHAI, జగిత్యాల (NH-63)

జీవో 917ను కొట్టివేయాలి
- మంత్రుల ఐటీని ప్రభుత్వం చెల్లించడం అన్యాయం
- హైకోర్టులో పిల్ దాఖలు

హైదరాబాద్, జూలై 5 (నమస్తే తెలంగాణ): సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖుల వేతనాలపై ఆదాయపన్నును రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేలా 2015లో వెలువడిన జీవో 917ను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సంస్థ కార్యదర్శి సోమ శ్రీనివాసరెడ్డి వేసిన పిల్‌పై హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారణ చేయనున్నది. ఈ కేసులో ప్రతివాదులుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సాధారణ పరిపాలన శాఖ ముఖ్యకార్యదర్శిని చేర్చారు. మంత్రులు చెల్లించాల్సిన పన్నును ప్రభుత్వ ఖజానా నుంచి చెల్లించడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. వేతనాలు, పెన్షన్, అనర్హతపై తొలగింపు చట్టం 1953 లోని సెక్షన్ 3(4) ప్రకారం పన్ను చెల్లింపులో వెసులుబాటు ఇవ్వడం రా జ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని శ్రీనివాస రెడ్డి కోరారు. 2015లో జారీ చేసిన జీవో 917కి రాష్ట్ర ప్రభుత్వం పలు సవరణలు తేవడంతో మంత్రులతో పాటు క్యాబినెట్ ర్యాంకు ఉన్న అడ్వయిజర్లు, చైర్మన్లు, పార్లమెంట్ సెక్రటరీలు, ఇతరులకు కూడా ప్రభుత్వమే పన్ను చెల్లిస్తున్నదని, ఆ జీవోను కొట్టేయాలని విజ్ఞప్తిచేశారు. జీవోను గుట్టుగా ఉంచారని, ఇప్పటివరకు ఎంతమందికి ఎంత మొ త్తం పన్ను కట్టిందీ వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ద్వారా కోరితే ఇవ్వలేదని తెలిపారు. ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్మును ప్రభుత్వ ఖజానా నుంచి మంత్రుల ఆదాయాలకు పన్ను కట్టడం అన్యాయమని పేర్కొన్నారు.

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి	ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్	అపర్ణ పినీమాస్ - నల్లగండ్ల
పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి	PVR ఎర్రమంజిల్ (4D)(తెలుగు)	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్	PVR పినీఆర్ - మూసారంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి	INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
ASIAN పద్మప్రియన్‌రాధిక - కాప్రా	PVR ఐకావ్ - హైటెక్ సిటీ	INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
జెపీ ఎ/సి - చందానగర్	PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి	INOX ఎం.పి.మాల్ - కాచిగూడ
షా కాంప్లెక్స్ - చింతల్	PVR ఎఐఆర్ ఎ/సి - మల్లాపూర్	INOX పత్మనెక్లెస్ మాల్ - కవాడిగూడ
పినీమార్ట్ - ఆర్.సి.పురం	Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి	INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
ఎం.జె.ఆర్ - నారపల్లి	Cinepolis CCPL - మల్కాజ్‌గిరి	AMB ఎఎంఆర్ - మౌలాలి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్	Cinepolis డి.ఎస్.ఎల్ - ఉప్పల్	MOVIETHE ప్లాటినమ్ - అమీర్‌పేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్	MOVIETHE ప్లాటినమ్ - గచ్చిబౌలి
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	Cinepolis సుధ ఎ/సి - శాలిబండ	ASIAN పినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మురళి పినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్	తిరుమల పినీమాస్ - సికింద్రాబాద్
PVR హైటెక్ మాల్ - కూకట్‌పల్లి	మురళి పినిమాస్ - ఐడీపీఎల్	తిరుమల పినీమాస్ - నిజామాబాద్
PVR గరుడా - పంజాగుట్ట	మురళి పినిమాస్ - చందానగర్	GPR జిపినీర్ - కూకట్‌పల్లి

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP



వరంగల్ జిల్లా

పినీఆర్ యష్ణి - వరంగల్	ముక్తాఏ ఎ/సి - కరీంనగర్	వెంకటరమణ - మక్తల్
ఏషియన్ జెమిని - వరంగల్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల	శ్రీమాధవ్ ఎ/సి- ఐజా
రాధిక - వరంగల్ (3డీ తెలుగు)	ఊర్వశి ఎ/సి - గోదావరిఖని	వెంకటేశ్వర ఎ/సి - పెబ్బేర్
వెంకటక్రామ ఎ/సి - వరంగల్	పద్మరాజ్ - సిరిసిల్ల(2డీ)	వసంయాంభ - ముక్తిపాడు
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ	మురళీ దీలక్స్ - జమ్మికుంట	వెంకటేశ్వరస్వామి-1 - ఆమన్‌గల్
అమృత ఎ/సి - హన్మకొండ	పండిత ఎ/సి- పెద్దపల్లి (3డీ)	వెంకటేశ్వర ఎ/సి - కొల్లాపూర్
అశోక - హన్మకొండ (3డీ)	శివరామకృష్ణ - వేములవాడ	**పల్నాడు జిల్లా**
భవాని 70 ఎ/సి - కాజీపేట	సపరాజ్ - హుజూరాబాద్	తిరుమల 70 ఎ/సి - నల్గొండ
పృథ్వి కకామందిర్ - జగగాం	లక్ష్మీ 70 ఎ/సి - కోరుట్ల	పద్మరాజ్ ఎ/సి - నల్గొండ
ముకుంద - మహబూబాబాద్	వెంకటేశ్వర - హుస్నాబాద్	రాఘవ - మిర్యాలగూడ
జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్	సాయికృష్ణ ఎ/సి - మెట్‌పల్లి	శ్రీవినాష ఎ/సి - మిర్యాలగూడ
కాకతీయ ఎ/సి - పరకాల	శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్	శ్రీవినాష - కోదాడ (3డీ తెలుగు)
ఊర్వశి ఎ/సి - భూపాలపల్లి	యష్‌ఆర్ శ్రీవినాష - మంథని	విష్ణురామ్ ఎ/సి - కోదాడ
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్	**నిజామాబాద్ జిల్లా**	జీహెచ్‌ఆర్ ఎ/సి - కోదాడ
బాలాజీ ఎ/సి - ములుగు	విజయ - నిజామాబాద్ (3డీ తెలుగు)	మహంధర ఎ/సి - భువనగిరి
విజెకె మూవీమ్యాక్స్ - చేర్యాల	సపరాజ్ ఎ/సి - నిజామాబాద్	ఏషియన్ తిరుమల - సూర్యాపేట
మూర్తికమాలిర్ - నేక్కొండ	దేవి ఎ/సి - నిజామాబాద్	పద్మ 70 ఎ/సి - సూర్యాపేట్
నారాయణ - హసన్‌పత్తి	పినిఆర్ వేణు - నిజామాబాద్	మహేష్ ఎ/సి - దేవరకొండ
లక్ష్మీ 70 ఎ/సి - మలిపెద్ద	పినిఆర్ వేణు - నిజామాబాద్(హిందీ)	వెంకటేశ్వర ఎ/సి - కరీరేకల్
పవీవీనీమా - రాయ్‌నీకమలాపూర్	గీతా ఎఫక్టివ్ - నిజామాబాద్	సాయిబాబా - హుజూర్‌నగర్
తిరుమల ఎ/సి - పాలకుర్తి	ప్రియా 70 ఎ/సి - కామారెడ్డి	శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
భారతీయ - వర్ధన్నపేట్	దర్పన్ - కామారెడ్డి (3డీ తెలుగు)	ఎపి రామారావ్ - తిరుమలగిరి
మహాలక్ష్మీ - స్టేషన్‌మీనీపూర్	పినిఆర్ పినిమాస్ - ఆర్మూర్	లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట
భువనగిరి జిల్లా	మహేశ్వరి ఎ/సి - బాన్సువాడ	లక్ష్మీ 70 ఎంఎం ఎ/సి - మాల్
శ్రీనివాస ఎ/సి - భువనగిరి	రామ్‌ప్రకాష్ - నాగిరెడ్డిపేట్	అచ్చిరెడ్డి ఎ/సి - హోలియా
సాయిబాలాజీ - సత్తుపల్లి	**మహబూబ్‌నగర్ జిల్లా**	పద్మావతి ఎ/సి - దామర్లచర్ల
కకాంజలి ఎ/సి - ఇల్లందు	ఎవిడి తిరుమల - మహబూబ్‌నగర్	వెంకటరామ - నేరేడ్‌చర్ల
లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట	శ్రీనివాస - మహబూబ్‌నగర్	మిర్యాల 70 ఎ/సి - చిట్యాల
శాంతి 70 ఎ/సి - మధిర	రామకృష్ణ - షాద్‌నగర్ (3డీతెలుగు)	పద్మనారాయణ - చుండూర్
పీతారామ - మణుగూర్(2డీ)	సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్	వెంకటేశ్వర - వలిగొండ
శ్రీదుర్గ కకామందిర్ - బోనకల్	వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి	విజయలక్ష్మీ ఎ/సి - నాంపల్లి
లక్ష్మీ సినీప్లెక్స్ - కల్లూరు	శ్రీరామ - వనపర్తి (3డీ)	**ఆదిలాబాద్ జిల్లా**
కరీంనగర్ జిల్లా	SVC పినిమాస్ - గద్వాల్	పద్మరాజ్ దీలక్స్ - ఆదిలాబాద్
మమత - కరీంనగర్(3డీ)	రవి ఎ/సి - నాగర్‌కర్నూల్	పద్మరాజ్ ఎ/సి - ఆదిలాబాద్
SVC ప్రతిమా - కరీంనగర్	SVC పినిమాస్ - గద్వాల్(3డీ తెలుగు)	మహేశ్వరి - ఆదిలాబాద్(హిందీ)
	శ్రీసాయిరామ్ - అచ్చంపేట్	SVC జెమిని - మంచిర్యాల
	మునోహర్ - నారాయణపేట్	శ్రీనివాస - మంచిర్యాల(2డీతెలుగు)
	శ్రీదేవి ఎ/సి - కొత్తకోట	నారాయణ - నిర్మల్(2డీ తెలుగు)
	శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల	తిరుమల ఎ/సి - నిర్మల్
	అశోక 70 ఎ/సి - కల్వకుర్తి	GLOBAL CINEMAS LLP
	రాఘవేంద్ర ఎ/సి - దేవరకద్ర	

AMB ఎఎంబి - గచ్చిబౌలి 7.40,8.00 8.05,8.15,8.35,11.15,11.35,11 .45,2.50,3.05,3.20,3.25, 6.25, 6.45,6.55,10.00,10.15,10.20,10.35 (హిందీ 3డీ) 10.30 (హిందీ 2డీ) 12.05, 7.10 (తెలుగు 3D) 11.50,3.40,7.00	PVR వెక్ట్ గచ్చిబౌలి ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 3డీ) 9.40,10.00,1.10,1.20, 4.05,7.15,7.25,11.00,11.10 (తెలుగు 2డీ) 9.20,10.40,1.05, 4.30,7.35,11.20(హిందీ)10.20,12.45 PVR పినిఆర్ - ఎర్రమంజిల్ (4D)(తెలుగు) (తెలుగు 3డీ) 11.25,3.10,3.40,6.55, 7.25,10.40 (తెలుగు 2డీ) 9.15, 9.45,11.45,1.00,4.45,6.15 6.45,10.00,10.30,11.00 (హిందీ 2డీ) 4.05,11.00PM	RAH రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డీ) 10.45,1.15,2.30, 6.15,9.15,10.00 (తెలుగు 2డీ) 11.45,3.30,7.15,11.00PM LKN లక్ష్మీనరసింహ - మియాపూర్ (తెలుగు 3డీ) 10.45,1.15,2.30,6.15,9.15, 10.00 (తెలుగు 2డీ) 11.45,3.30,7.15,11.00 INOX ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డీ) 10.15,10.50,2.30, 3.30,6.15,7.15,10.00,10.40,1 1.00 (తెలుగు 3డీ) 12.45, 6.50,(హిందీ 2డీ) 11.00,7.00
పినీప్లానెట్ - కొంపల్లి 10.05 10.20,12.10,12.20,3.40,4.10, 7.00,7.15,10